వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- 'వలంటీర్లకు వందనం' కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి

చీపురుపల్లిరూరల్(గరివిడి): ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామ వలంటీర్, సచివాలయ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగ ళవారం నిర్వహించిన 'వలంటీర్లకు వందనం' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. సేవావజ్ర అవార్డుకు ఎంపికైన వలంటీర్లు కింతాడ ఆదినారాయణ, మీసాల రామునాయుడును, సేవారత్న అవార్డులకు ఎంపికైన వలంటీర్లు ఎలకల సత్తిబాబు, కూను బిల్లి కుమారి, బుక్కూరు కామేష్, కడుమల విజయలక్ష్మి, పెందుర్తి పైడిరాజును సన్మానించారు. ఈసందర్భంగా జెడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పారదర్శకంగా పథకాలు, సేవలు అందుతున్నాయన్నారు. వలంటీర్లు నిస్వా ర్థసేవకులని అన్నారు.ప్రజలకు సేవ చేయ డం వరమని, అలాంటి సేవలను అందిస్తున్న వలంటీర్లకు ఎంతైనా రుణపడి ఉంటామన్నారు. సీఎం జగన్ ప్రజాప్రతినిధుల కంటే వలంటీర్లకు ఎక్కువ గౌరవం ఇస్తున్నారని అన్నారు. ప్రజలకు పథకాలు, వృద్ధులు, వితంతవులు, దివ్యాంగులకు పింఛన్‌లు అందజేస్తూ వారి కళ్లల్లో ఆనందాన్ని చూసే అదృష్టాన్ని వలంటీర్లకు సీఎం జగన్ కల్పించారన్నారు. గరివిడి మండలంలో ఈ అయిదేళ్ల కాలంలో ప్రభుత్వం రూ.350 కోట్లను వివిధ సంక్షేమ పథకాల రూపంలో రూపాయి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అందిం చిందని, ఇది వలంటీర్ల వల్లే సాధ్యమైందన్నారు. ఈరోజు ప్రజాప్రతినిధులమంతా గౌరవంగా తలెత్తుకునేలా ఉన్నామంటే వలంటీర్ వ్యవస్థే కారణమని అన్నారు. ప్రభు త్వం ప్రజల కోసం ఎన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ఎల్లో మీడియా, ప్రతిపక్ష పార్టీల నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వారి దుష్ప్రచారాన్ని తిప్పికొ ట్టాలని సూచించారు. ఎంపీడీఓ కె.నిశ్చిత, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు జి.వెంకట అప్పలరాజు, జి.శ్రీరాములనాయుడు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



చీపురుపల్లిరూరల్(గరివిడి): వలంటీర్లను సన్మానిస్తున్న జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు, నాయకులు



లక్కవరపుకోట: సేవా వజ్ర, రత్న అవార్డులు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వలంటీర్ల సేవలు అమోఘం

లక్కవరపుకోట: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మం డల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 'వలంటీర్లకు వందనం' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. సేవావజ్ర అవార్డుకు ఎంపికైన వలంటీర్ ఇమంది వెంకటఅలేఖ్య, సేవారత్న అవార్డులకు ఎంపికైన వలంటీలర్లు మాదిరెడ్డి గోవిందమ్మ, అమరపల్లి ఉమ, గొలగాని వెంకటలక్ష్మి, కండిపల్లి రమాదేవి, కొట్యాడ నాగ భారతిని ఎమ్మెల్యే సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే మండలంలోని మిగతా 284 మంది వలంటీర్లను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్‌వ్యవస్థ ద్వారా ప్రజలకు పథకాలు ఇంటివద్దే అందుతున్నా యన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వలంటీర్లు సేవలందించార న్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యాలు, ఆశయ సాధకులుగా వలంటీర్లు నిలుస్తున్నారని అన్నారు. సామాన్య ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి అంటే వైఎస్సార్‌సీపీ మరోమారు అధికారంలోకి రావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఇంటికి వివరించాలని వలంటీర్లకు సూచించారు. ప్రభుత్వంపై టీడీపీ నాయకులు గ్రామాల్లో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని చెప్పారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ మదునూరు శ్రీనురాజు, మండల జేసీఎస్ కన్వీనర్ యడ్ల కిశోర్, ఎంపీడీఓ కె.రూపేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



సత్యనారాయణ స్వామి వ్రతాలు చేస్తున్న భక్తులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని గర్భాం రోడ్డులోని సూర్యసదనంలో మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. సూర్యపీఠం నిర్వాహకులు వేమకోటి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ వ్రతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా..



మృతుడు సూరినాగరాజు తల్లి విజయకుమారికి నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఔదార్యాన్ని చాటుకున్నా రు. తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు సూరినాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. వీరి కుటుంబం ఆర్థిక ఇబ్బం దులతో పలాసను విడిచి విజయనగరం జిల్లా చీపురుపల్లి వెళ్లిపోయారు. నాగరాజు చనిపోయిన విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు రూ.1.50 లక్షలు సేకరించారు. ఈ మొత్తాన్ని చీపురుపల్లిలోని నాగరాజు ఇంటికి మంగళవారం వెళ్లి అతని తల్లి విజయకుమారికి అందజేశారు. పూర్వవిద్యార్థులు సూరి, సంతోష్‌కుమార్, జామి శ్రీనివాస్, జోగి ఉమ, పాట్నూరు జయరాం ఉన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన



ఎస్.కోటలో స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఈఆర్‌ఓ మురళీకృష్ణ తదితరులు

శృంగవరపుకోట: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు, విధులు, బాధ్యతలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఎస్.కోటలో మంగళవారం సాయంత్రం నియోజకవర్గంలోని అయిదు మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ప్రతీ వారం రాజకీయ నాయకులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. అనంతరం ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. వేపాడ, ఎస్.కోట,కొత్తవలస, ఎల్.కోట జామి తహసీల్దార్‌లు ప్రసన్నకుమార్, రమాబాయి, చంద్రశేఖర్, ఆయా మండలాల ఎంపీడీఓలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ



పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న శ్రీనివాసనాయుడు

చీపురుపల్లి: రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు గోల్డ్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను పట్టణంలోని జెడ్పీటీసీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు మంగళవారం అభినందించారు. జిల్లాలోని రాజాం పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో శివసైన్యం కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 18న సెకెండ్ స్టేట్ లెవల్ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన ఎల్.హితేష్, బి.రామచైతన్య, పి.బాలాదిత్య, వై.దిలీప్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. కాటా, కుమిటీ విభాగంలో జశ్వంత్, ద్రోణకుమార్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు.

జిందాల్ నిర్వాసితుల నిరాహారదీక్ష



నిరాహారదీక్ష చేస్తున్న జిందాల్ నిర్వాసితులు

శృంగవరపుకోట: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిందాల్ అల్యూమినియం కంపెనీ భూ నిర్వాసితులు మంగళవారం నిరాహార దీక్షలు ప్రారంభించారు. 2008లో జిందాల్ అల్యూమినియం కర్మాగారం కోసం భూములు ఇచ్చామని, 16 సంవత్సరాలు గడుస్తున్నా పరిశ్రమ రాకపోవడంతో తమ పిల్లలకు ఉపాధికరువైందని వాపోయారు. నిర్వాసితులకు ఎస్.కోట ఎంపీపీ సోమేశ్వరరావుతోపాటు పలువురు మండల ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

బొండపల్లి: జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఎంపీడీఓ ఎస్.హరి హరరావు సూచించారు.మండలంలోని అంబటివలస గ్రామ సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వలంటీర్లు, లబ్ధిదారులతో మంగళవారం ఆయన సమావే శం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల దశల ఆధారంగా ప్రభుత్వం బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లిస్తోందని, నిర్మాణాలను త్వర గా పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. హౌసింగ్ జేఈఈ గంగాధర్, వైఎస్సార్ సీపీ నాయకులు రౌతు చిన్న, తాళ్లపూడి అప్పలనాయుడు తదితరులు పాల్గొ న్నారు.



లబ్ధిదారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వలంటీర్లతో సమావేశమైన ఎంపీడీఓ హరిహరరావు

వైఎస్సార్‌సీపీ పాలనలోనే గ్రామాల సమగ్రాభివృద్ధి



రంగాపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- 'గ్రామసందర్శన'లో ఎమ్మెల్యే కడుబండి

లక్కవరపుకోట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామాలు సమగ్రాభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. 'గ్రామసందర్శన' కార్యక్రమంలో భాగంగా మండలంలోని రంగాపురంలో మంగళవారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఎమ్మెల్యేకు మహిళలు హారతులుపట్టి స్వాగతం పలికారు. గ్రామస్తుల యోగక్షేమాలు, వారి సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నార న్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ ఇంటింకి మేలు జరిగిందని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వం పాలనకు ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలనకు మధ్య తేడాలను మీరే తెలుసుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీలు ఎం.శ్రీనురాజు, ఆవాల శ్యామల, సర్పంచ్ ఆవాల జయలక్ష్మి, మండల జేసీఎస్ ఇన్‌చార్జి యడ్ల కిశోర్, మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు తూర్పాటి అప్పలరాజు, పార్టీ నాయకులు ఆవాల సత్యనారాయణ, పి.వెంకటేష్, బెహరా వరహాలబాబు, బెహరా కిరణ్ పాల్గొన్నారు.

నేడు రామస్వామిపేటలో...

వేపాడ: మండలంలోని రామస్వామిపేట గ్రామంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం 'గ్రామసందర్శన' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే కొండగంగుబూడి పంచాయతీ సారవానిపాలెం గిరిజన గ్రామానికి వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. మండల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

నేడు 'వలంటీర్లకు వందనం'

దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రకుమారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సేవావజ్ర, రత్న అవార్డులకు ఎంపికైన వలంటీర్లకు గజపతినగ రం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సన్మానిస్తారని పేర్కొన్నారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

వేపాడలో..

వేపాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.ఉమ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అతిథిగా హాజరై సేవావజ్ర, సేవా రత్న అవార్డులకు ఎంపికైన వలంటీర్లను సన్మానిస్తారని పేర్కొన్నారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

రాష్ట్ర అయ్యరక సంఘం గౌరవ అధ్యక్షుడు మృతి



శరభన్నపాత్రుడు(ఫైల్)

కొత్తవలస: రాష్ట్ర అయ్యరక సంఘం గౌరవ అధ్యక్షుడు పెదిరెడ్ల శరభన్నపాత్రుడు (68) మండలంలోని కొత్త సుంకరపాలెం గ్రామంలోని తన నివాసంలో మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఈయన రాష్ట్ర అయ్యరక సంఘం అధ్యక్షుడిగా, ప్రాంతీయ సంఘం అధ్యక్షుడిగా సేవలు అందించారు. ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడు బాబు, అయ్యరక సంఘం పెద్దలు పెదిరెడ్ల రాజశేఖర్ సందర్శించి, నివాళి అర్పించారు. ఆయన మృతి అయ్యరక కులస్తులకు తీరని లోటని అన్నారు.

సామాజిక న్యాయం అవసరం



గంట్యాడ: మాట్లాడుతున్న పీఎల్‌ఏపీయూఎస్ ఛైర్మన్ దుర్గయ్య

గంట్యాడ: కుల,మత, ధనిక, పేద అనే తేడా లేకుండా అందరికి సామాజిక న్యాయం అవసరమని ప్రజోపయోగ సేవల శాశ్వత లోక్ అదాలత్ (పీఎల్ఏపీయూఎస్) ఛైర్మన్ గరికిన దుర్గయ్య అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయదినోత్సవం సందర్భంగా మండలంలోని కొర్లాం గ్రామంలో మంగళవారం న్యాయఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజం నిర్మాణం కోసం అంతా కృషి చేయాలని కో రారు. కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌లను ఆశ్రయించాలని, సెషన్స్ కేసుల్లో ఉన్న ముద్దా యిలకు బెయిల్, కేసుల విచారణ కోసం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌ను సంప్రదించాలని సూచించారు. తహసీ ల్దార్ పి.నీలకంటేశ్వరరెడ్డి మాట్లాడుతూ భూములు కొనుగోలు చేసే వారు ఆభూములకు సంబంధించిన లింక్ డాక్యుమెంట్లు తీసుకోవాలని తెలిపారు.జనన, మరణ ధ్రువపత్రాల కోసం సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఐసీడీఎస్ పీఓ ఉమాభారతి, స్థానిక నాయకులు వెంకటేశ్వరరెడ్డి, కరక శ్రీను, చప్ప సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.



గజపతినగరం: మాట్లాడుతున్న జడ్జి కనకలక్ష్మి

ప్రజలందరికీ సమన్యాయం

గజపతినగరం: చట్టపరంగా ఎలాంటి వివక్ష, తారతమ్యం లేకుండా ప్రజలందరికీ సమన్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి తెలిపారు. స్థానిక సివిల్ కోర్టులో మంగళవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహించారు. కక్షిదారులకు న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. పేదలు, సామాన్యులు నేషనల్ లీగల్ సెల్ అథారిటీ ద్వారా ఉచితంగా న్యాయసేవలు పొందవచ్చన్నారు. న్యాయవాదులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

75,576 మందికి వైద్య పరీక్షలు



జాగరం ఆరోగ్యసురక్ష శిబిరంలో మందులు అందజేస్తున్న డీఎంహెచ్‌ఓ భాస్కరరావు

జామి: జిల్లాలో జనవరి 2వ తేదీ నుంచి చేపట్టిన రెండో విడత జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాల్లో 75,576 మందికి వైద్యసేవలు అందించినట్లు డీఎంహెచ్‌ఓ భాస్కరరావు తెలిపారు. జామి మండలం జాగరంలో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఇప్పటివరకు 191 వైద్యశిబిరాలు నిర్వహించామన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. ఆయన వెంట జామి పీహెచ్‌సీ వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మి, స్త్రీ ప్రసూతి వైద్యనిపుణులు ఉషారాణి, ఎముకల విభాగం వైద్యాధికారి రవితేజ, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.అనిల్‌ప్రేమ్‌కుమార్, సీహెచ్‌ఓ చంద్రశేఖర్‌రాజు, ఈఓ సత్తిరాజు, ఎంపీటీసీ సభ్యుడు పి.నరసింహనాయుడు, సర్పంచ్ వి.పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోర్ల ప్రారంభం

గంట్యాడ: మండలంలోని పెదవేమలి గ్రామంలో ప్రజలకు తాగునీటి నిమిత్తం మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన రెండు హ్యాండ్ బోర్లను ఎంపీటీసీ పాటుపురెడ్డి భవాని మంగళవారం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లు కృష్ణమ్మ, గండి రాము, రెడ్డి సింహాద్రి, జి.జగన్నాథం పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాల సేవలను వినియోగించుకోండి

బొండపల్లి: మండలంలోని సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ ప్రత్యేక కేంద్రాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎస్.హరిహరరావు మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు. ఓంపల్లి సచివాలయంలో ఈనెల 21వ తే దీన, నెలివాడ సచివాలయంలో 22న, గరుడుబిల్లి సచివాలయంలో 23న ఆధార్ ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధార్ కార్డులకు సంబంధించిన అన్ని సమస్యలనూ ఈ కేంద్రాల వద్ద పరిష్కరించుకోవచ్చని సూచించారు.

ఎల్ఐపీ అమలు తీరు పరిశీలన

జామి: మండలంలోని కుమరాం గ్రామ ఉన్నతపాఠశాలలో ఎల్ఐపీ(లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్) ప్రోగ్రాం అమలు తీరును స్టేట్ రిసోర్స్ పర్సన్‌లు పి.ఈశ్వరరావు,ఎస్.సోమేష్, సీహెచ్.ఎన్. ధార, కె.సూర్యారావు మంగళవారం పరిశీలించారు. 6,7,8వ తరగతుల విద్యార్థులకు ఎల్ఐపీ విధానంలోఉపాధ్యాయులు చేస్తున్న బోధనను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి, హెచ్‌ఎం సీహెచ్. పద్మావతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఎల్ఐపీని మరింత మెరుగుపరిచే విధంగా సూచనలు,సలహాలు అందించారు. జిల్లా ఏఎంఓ ప్రసాద్ తదితరులు వారి వెంట ఉన్నారు.

రాయితీపై డ్రిప్ పరికరాలు

కొత్తవలస: బిందు,తుంపర పరికరాలను ప్రభుత్వం రాయితీపై అందజేస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించుకోవాలని ఉద్యానవనశాఖ అధికారి పద్మ సూచించారు. మండలంలోని గులివిందాడ గ్రామంలో రైతులకు రాయితీపై అందజేసిన బిందు,తుంపర పరికరాలను మంగళవారం ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 ఎకరాల లోపు రైతులకు ఈ పరికరాలను 90 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు. 5 ఎకరాలు దాటి ఉన్న రైతులకు 50 శాతం రాయితీపై అందజేస్తామన్నారు.మైక్రో ఇరిగేషన్ అధికారి ఏ.వి.ఎస్.ఎన్.మూర్తి, వీఏఏ దుర్గారావు తదితరులు ఆమె వెంట ఉన్నారు.

పశుఅక్రమ రవాణాపై నిఘా పెట్టాలి

బొండపల్లి: పశువులను అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లోగిస రామకృష్ణ కోరారు. ఇటీవల పశువుల కళేభరాలు, వ్యర్థాలను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని వాడిని పూడ్చిపెట్టించిన స్థానిక ఎస్ఐ కె.లక్ష్మణరావు, కానిస్టేబుల్ తాళ్లపూడి అప్పలనాయుడును మంగళవారం ఆయన సత్కరించారు. అలాగే సమాఖ్య సభ్యులతో కలిసి ఎస్ఐకు వినతిపత్రం అందజేశారు. పశువుల అ క్రమ రవాణాపై నిఘా పెట్టా లని కోరారు. జిల్లా సమాఖ్య సభ్యులు కేధారిశెటి సత్యనారాయణ,చోళ్ల రాజకుమారి,మద్దిల సోంబాబు, పి.యుంగధర్, ఎన్.సత్యవతి, ఎన్.దేవి, పి.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావేదిక రేపు

వేపాడ: మండలంలో 2022- 2023 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి పనులపై సోషల్ ఆడిట్‌ను సిబ్బంది ఇటీవల పూర్తి చేశారు. సంబంధిత నివేదికలపై మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.ఉమ మంగళవారం ఓప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రజావేదిక ప్రారంభమవు తుందని, వేతనదారులు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. పేదలకు రక్ష

- గ్రామాల్లో ఆరోగ్య సురక్ష శిబిరాలు
- 1,236 మందికి వైద్య పరీక్షలు
- ఉచితంగా మందుల కిట్ల పంపిణీ



గుర్ల: తాతావారి కిట్టాలిలో రోగులకు మందుల కిట్లు అందజేస్తున్న నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, తదితరులు



వేపాడ: దబ్బిరాజుపేటలో సేవలందిస్తున్న డాక్టర్ రాజు, వైద్యసిబ్బంది

గుర్ల: ప్రభుత్వం చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తోందని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయ ణరాజు, బెల్లాన బంగారునాయుడు అన్నారు. మండలంలోని తాతావారి కిట్టాలిలో మంగళవారం నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాన్ని నాయకులు సందర్శిం చారు. శిబిరంలో 80 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందుల కిట్లు అంద జేశామని తెట్టంగి పీహెచ్‌సీ వైద్యాధికారి స్వప్నప్రియ తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, నాయకులు బెల్లాన రామునాయుడు, ఈఓపీఆర్డీ గాయత్రి పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

గజపతినగరం: ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు గార తవుడు అన్నారు. మండలంలోని శ్రీరంగరాజపురం గ్రామంలో మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు సుష్మ, పుష్పాంజలి ఆధ్వ ర్యంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో 407 మందికి వివిధ వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందజేశామని వైద్యులు తెలిపారు. జెడ్పీటీసీ తవుడు మాట్లాడుతూ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులు గా ఉండాలనే ఉద్దేశంతో గ్రామాల్లో ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తోందని చెప్పారు. ప్రజలకు గ్రామాల్లోనే మెరుగై న వైద్య సేవలు అందుతున్నాయన్నారు. గైనకాలజిస్ట్ శోభాదేవి, ఫల్మనాలజిస్ట్ చరణ్, తదితర వైద్య సిబ్బంది శిబిరంలో సేవలం దించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షు డు బూడి వెంకటరావు, ఎంపీడీ ఓ జయంతి ప్రసాద్, పాతశ్రీరంగరాజపురం, కొత్త శ్రీరంగరాజపురం గ్రామాల సర్పంచ్‌లు గిడిజాల కామునాయుడు, యిజ్జిరోతు పైడిపునాయుడు, నాయకులు బెల్లాన త్రినాథరావు, ఏనుగుల శ్రీనివాసరావు, పంచాయతీ కా ర్యదర్శి మణి పాల్గొన్నారు.



కొత్తవలస: సంతపాలెంలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ఎంపీడీఓ రమణయ్య

సద్వినియోగించుకోండి

కొత్తవలస: గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని ఎంపీడీఓ వై.రమణయ్య సూచించారు. మండలంలోని సంతపాలెం గ్రామంలో మంగళవా రం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన పరిశీలించారు. శిబిరంలో 342 మందికి వైద్యులు వివిధ వైద్య పరీక్షలు చేశారు.ఎంపీటీసీ వెలగల వెంకటరమణ, వైఎస్సార్ సీపీ నాయకులు డి.ఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు.



గజపతినగరం: వృద్ధురాలికి మందుల కిట్ అందజేస్తున్న జెడ్పీటీసీ తవుడు,తదితరులు

దబ్బిరాజుపేటలో..

వేపాడ: మండలంలోని దబ్బిరాజుపేటలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు.వైద్యులు రాజు,ఎస్.నాగమణి ,ఆర్.రజిత, సీహెచ్ ఈశ్వరరావు తదితర సిబ్బంది 407 మందికి వైద్యసేవలు అందించారు. 136 మందికి రక్త పరీక్షలు చేశారు. అయిదుగురిని మెరుగైన వైద్య సేవల నిమిత్తం జిల్లా కేంద్ర,కేజీహెచ్ ఆస్పత్రులకు రిఫర్ చేశారు. దబ్బిరాజుపేట, చామలాపల్లి సర్పంచ్‌లు దండు ముత్యాలమ్మ, కోలా సతీష్, ఎంపీటీసీ సీహెచ్.లక్ష్మి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.